# లక్ష మందితో జనగామ సభ



చేర్యాలలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

- పల్లెలన్నీ ప్రజాఆశీర్వాద సభకే..
- కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి
- ప్రజాసేవ చేసేందుకే జనగామ బరిలోకి
- బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి
- సభ ఏర్పాట్లు, జనసమీకరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం

చేర్యాల, అక్టోబర్ 12 : ఈ నెల 16న జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించే ప్రజా ఆశీర్వాద సభకు చేర్యాల ప్రాంతంలోని పల్లెలన్నీ తరలిరానున్నాయని, గులాబీ శ్రేణులు భారీ సంఖ్యలో జనసమీకరణ చేయాలని బీఆర్‌ఎస్ జనగామ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి సూచించారు. పట్టణంలోని గురువారం చేర్యాలటౌన్, చేర్యాల రూరల్ మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్యతో కలిసి సమావేశం నిర్వహించి జనసమీకరణ, రవాణా తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనగామలో లక్ష మందితో ప్రగతి, ప్రజా ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనగామ, చేర్యాల ప్రాంతాల ప్రజలకు సేవ చేసేందుకు తాను బరిలో ఉన్నట్లు తెలిపారు. గడపగడపకూ తిరిగి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రచారం చేయాలన్నారు. 48 రోజులు కష్టపడి పని చేయాలని, జనగామపై గులాబీ జెండా ఎగురువేయడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. సమావేశాల్లో పార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, ముస్త్యాల నాగేశ్వర్‌రావు, ఎంపీపీలు వుల్లంపల్లి కరుణాకర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అంకుగారి స్వరూపారాణీశ్రీధర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ సుంకరి మల్లేశంగౌడ్, వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, నిమ్మ రాజీవ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఉల్లెంగల ఏకానందం, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గదరాజు చందు, ఉపాధ్యక్షుడు కోతి విజయ్, సర్పంచ్, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం

కొమురవెల్లి, అక్టోబర్ 12 : జనగామ జిల్లా కేంద్రంలో ఈ నెల 16న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దామని జనగామ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. గురువారం కొమురవెల్లి మండల కేంద్రంలోని మల్లికార్జున గార్డెన్‌లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గీస భిక్షపతి అధ్యక్షతన కొమురవెల్లి మండల బీఆర్‌ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యతో కలిసి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. జనగామ గడ్డపై బీఆర్‌ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు. సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ తలారి కీర్తనా కిషన్, జడ్పీటీసీ సిద్ధప్ప, వైస్ ఎంపీపీ రాజేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణాగౌడ్, కొమురవెల్లి సర్పంచ్ లతాకిష్టయ్య, ఉపసర్పంచ్ శ్రీధర్, మల్లన్న ఆలయ మాజీ డైరెక్టర్ నర్సింహులుగౌడ్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ సత్యనారాయణ, బీఆర్‌ఎస్ యూత్ మండలాధ్యక్షుడు స్వామిగౌడ్, బీఆర్‌ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు వంగ రాణి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు నర్సింహులు, బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు మహేశ్, మైనార్టీ మండలాధ్యక్షుడు ఎండీ.అర్షద్‌అలీ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు పాల్గొన్నారు.



కొమురవెల్లిలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



సిద్దిపేటలో పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి

# సీఎం కేసీఆర్ సభ ఏర్పాట్లు షురూ

### ఏర్పాట్లను పరిశీలించిన బీఆర్‌ఎస్ నాయకులు

సిద్దిపేట, అక్టోబర్12 : ఈ నెల 17న సిద్దిపేటలో జరగనున్న ప్రగతి ఆశీర్వాద సభ ఏర్పాట్ల పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సభ ఏర్పాట్ల పనులను మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు, సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి గురువారం పరిశీలించారు. సిద్దిపేట నాగదేవత గుడి చౌరస్తా నుంచి సిరిసిల్ల వెళ్లే బైపాస్ రోడ్డులో సభ నిర్వహించనున్నారు. సభాస్థలం చదును చేసే పనులు చురుగ్గా జరుగుతున్నాయి. కార్యక్రమంలో గురజాడ శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, దరిపల్లి శ్రీనువాస్, రజనీకాంత్‌రెడ్డి, చాంద్‌బాయి, వెంకట్ రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.



బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మెదక్ ఎంపీ

# బీఆర్‌ఎస్‌లోకి భారీగా చేరికలు

- బీఆర్‌ఎస్‌లో చేరిన పెద్దగుండవెల్లి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు

దుబ్బాక, అక్టోబర్ 12 : దుబ్బాక నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎదురులేని శక్తిగా ఎదిగింది. రోజురోజుకూ పార్టీలోకి బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన నాయకులు భారీ సంఖ్యలో చేరుతున్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారు. గురువారం దుబ్బాక మం డలం పోతారం గ్రామంలో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుండెల్లి యాదవ్ రెడ్డి, నాయకులు రొట్టె రాజమౌళి, పెద్దగుండవెల్లి సర్పంచ్ సద్ది రాజిరెడ్డి పాల్గొన్నారు.

# దసరా పండుగకు ఆర్టీసీ బంపర్ ఆఫర్



సిద్దిపేట టౌన్, అక్టోబర్ 12 : బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ప్రజారవాణా ఆర్టీసీ ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్ నుంచి సిద్దిపేటకు ప్రతి 5 నిమిషాలకు ఒక బస్సును నడపనున్నది. దీంతోపాటు ప్రయాణికులకు నగదు బహుమతి ప్రకటించింది. ఈ సందర్భంగా సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి మట్లాడుతూ.. ఈ నెల 21 నుంచి 23 వరకు, తిరిగి 28 నుంచి 30 వరకు బస్సుల్లో ప్రయాణించిన 5గురు మహిళలు, 5 గురు పురుషులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.9,900 నగదు బహుమతిని అందిస్తామన్నారు. ప్రయాణికుల కోసం ప్రతి బస్టాండ్‌లో గిఫ్ట్ బాక్స్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రయాణం ముగించుకున్న తర్వాత టికెటు వెనకాల పేరు, ఫోన్ నెంబర్ రాసి డ్రా బాక్స్‌లో వేయాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు వినియోగించుకోవాలని కోరారు.




సిద్దిపేట పట్టణంలోని మెరీడియల్ పాఠశాలలో గురువారం నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మ ఆడారు. ప్రకృతిని పూజించే పండుగను ప్రజలు జరుపుకోవడం మీ అదృష్టమని కలెక్టర్ అన్నారు.
–సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 12

# ప్రతిష్ఠాత్మకంగా ప్రజా ఆశీర్వాద సభ

- సీఎం కేసీఆర్ తొలి సభను విజయవంతం చేద్దాం
- బహిరంగ సభ వద్ద అన్ని సౌకర్యాలు
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్‌లో సభాస్థలం పనుల పరిశీలన

హుస్నాబాద్, అక్టోబర్ 12 : హుస్నాబాద్‌లో ఈ నెల 15వ తేదీన జరుగబోయే సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నామని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. గురువారం పట్టణంలోని కరీంనగర్ రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో సీఎం సభ జరుగనున్న స్థలాన్ని స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి సందర్శించారు. సభాప్రాంగణం పక్కనే హెలీప్యాడ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలిసభను విజయవంత చేయడానికి బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు నిరంతరం శ్రమిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ సీఎం కేసీఆర్ సభకు రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. మహిళా ప్రజాప్రతినిధులు, నాయకులు ఇంటింటికీ వెళ్లి బొట్టుపెట్టి సభకు ఆహ్వానం పలుకుతున్నట్లు తెలిపారు. సభకు లక్షకు పైగా జనాన్ని తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సభాప్రాంగణంలో సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి సమస్య రాకుండా సకల సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పోలీసులు భారీ భద్రతా ఏర్పాటు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి, మార్కెట్ మాజీ చైర్మన్ ఎడబోయిన తిరుపతిరెడ్డి, యూత్ నాయకులు క్రాంతి రెడ్డి, రమేశ్‌నాయక్, బొజ్జ హరీశ్, గందె చిరంజీవి, విజయభాస్కర్, పిడిశెట్టి రాజు, మాచర్ల ఐలేశ్ తదితరులు పాల్గొన్నారు.



హుస్నాబాద్‌లో హెలీప్యాడ్ వద్ద బీఆర్‌ఎస్ యూత్ నాయకులతో ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

### సభాస్థలంలో కొనసాగుతున్న పనులు

సీఎం కేసీఆర్ తొలి ప్రజాఆశీర్వాద సభ జరిగే స్థలంలో పనులు చురుగ్గా కొనసాగుతున్నాయి. సభావేదిక కోసం ప్రత్యేక స్థలాన్ని ఏర్పాటు చేసి చదును చేస్తున్నారు. సభాస్థలం పక్కనే హెలీప్యాడ్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. సభాస్థలం చుట్టూ ఉన్న ఖాళీ స్థలాలను సైతం పార్కింగ్ కోసం చదును చేస్తున్నారు.